క్లుప్తంగా

అమెరికాలో బతుకమ్మ వేడుకలు



వర్ధన్నపేట : అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ రాజధానిలో వర్ధన్నపేటకు చెందిన ఆత్మకూరు రేష్మ సౌజన్య, చిన్నారి నితీక్ష తెలుగు కుటుంబాలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. కోలాటాలు, పాటలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటారు.

సన్మానం



దుగ్గొండి : తెలంగాణ శాసనమండలి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను మండలంలోని గిర్నిబావిలో తెలంగాణ ఉద్యమకారులు బొనగాని రవీందర్, బండెల సదానందం, తదితరులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీగా ఎన్నికై తొలిసారి నర్సంపేటకు వెళ్తుండగా గిర్నిబావిలో ఉద్యమకారులు కోదండరామ్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు పరుపాటి రఘోత్తంరెడ్డి, అనుముల రవి, డోకుల రమ, బృంగిమఠం సంధ్యారాణి, తోటకూరి లావణ్య, కోరె లక్ష్మీ, సద్ది అయిల్‌రెడ్డి, సూరం ఇంద్రసేనారెడ్డి, అండ్ర శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం కోశాధికారికి..



నల్లబెల్లి : ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారిగా ఎన్నికైన మండలంలోని రుద్రగూడెంకు చెందిన బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ గందె శ్రీనివాస్ గుప్తాను ఆ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ఇంగ్లే శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, నూటెంకి సూరయ్య, ఇంగ్లే రవి, సొసైటీ డైరెక్టర్ మంద రాజిరెడ్డి, కారుకూరి శ్రీనివాస్, మెరుగు రాజశేఖర్, గన్నారపు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ గణపతి సంఘం కమిటీ ఎన్నిక


పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండలో శ్రీరామ గణపతి సంఘం కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కుడికాల శ్రీధర్, అక్కల రాజు, అధ్యక్షుడిగా దర్నోజు దేవేందర్ చారి, ఉపాధ్యక్షుడిగా దుండి సురేశ్, కార్యదర్శిగా మామిళ్ల శ్రీనివాస్, కోశాధికారిగా తూర్పాటి కృష్ణ, ముఖ్య సలహాదార్లుగా గొర్ల అశోక్, కోల మల్లయ్య, ఎద్దు గణేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడారు. సంఘం బలోపేతానికి పాటుపడతానని చెప్పారు. గ్రామంలో సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే దిశగా కార్యాచరణ చేపడతామని తెలిపారు.

పరామర్శ



నర్సంపేట : రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అతడి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతి చెందిన క్రమంలో అతడి నివాసంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. తొలుత పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. మంత్రిని పరామర్శించిన వారిలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపీ పోరిక బలరాం నాయక్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులున్నారు.

చంద్రయ్యపల్లిలో..



గీసుకొండ : మండలంలోని చంద్రయ్యపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒగ్గె సాంబయ్యను అతడి తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన క్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆదివారం పరామర్శించారు. అనంతరం మనుగొండలో అల్లం పాల్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రడం భరత్, మర్రెడ్డి, నవీన్‌రాజు, బొందాలు, రాంబాబు, కందికొండ రాజు, అశోక్, శ్రవణ్, బాలరాజు, క్రాంతి, శివ, చిరంజీవి, రంజిత్, రవికుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



నర్సంపేట : పూజ చేస్తున్న భక్తులు



చెన్నారావుపేటలో..



ఖానాపురంలో..



నెక్కొండలో..



గీసుకొండ : అన్నదానం చేస్తున్న నాయకులు

నర్సంపేట : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆదివారం కొనసాగాయి. పట్టణంలోని 19వ వార్డులో అమ్మవారికి స్థానిక కౌన్సిలర్, టీపీసీసీ సభ్యుడు పెండెం లక్ష్మి–రామానంద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. పదో వార్డు పరిధిలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారు లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో దర్శనమివ్వగా వేద పండితుడు నిషాంత్ శర్మతోపాటు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పూజలు నిర్వహించారు. మల్లంపల్లి రోడ్డులోని వల్లభ్‌నగర్ స్కూల్ ఆవరణలో భక్త ఆంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్ నుంచి వల్లభ్‌నగర్ వరకు వివిధ దేవతల స్తంభాల దృశ్యాలు, లైటింగ్స్‌తో ప్రాంగణం అయోధ్య రామమందిరం శ్రీరామ చంద్రమూర్తి ధనుర్బాణంతో, హనుమంతుడి దృశ్యమాలికలో చూపరులకు కనువిందు చేసింది. అమ్మవారికి వేదపండితులు గూడ రామకృష్ణశర్మ, శ్రవణ్‌శర్మ హోమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. వికాస తరంగిని నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో శ్రీలలిత సహస్ర, విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వరాలయంలోని అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. నిర్వాహకులు 21 వేలతో అలంకరించి మొక్కు చెల్లించుకున్నారు.

ఖానాపురం : మండలంలో అమ్మవారు లలిత త్రిపుర సుందరీదేవి అవతావరంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.

నెక్కొండ : అమ్మవారు మీనాక్షి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రామలింగేశ్వరాలయంలోని కల్యాణ మండపంలో అమ్మవారి విగ్రహానికి అర్చకులు బీవీఎస్.శాస్త్రీ ఆధ్వర్యంలో శ్రీ సూక్త విధానంలో భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద జ్యోతిష్య పండితుడు శ్రావణ్‌శాస్త్రి, విగ్రదాత మార్త రాజు–రజిత తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : ధర్మారంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకుడు, కొండా దంపతుల అనుచరుడు బొల్లం శివ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్, బొల్లం భిక్షపతి, నాయకులు ఎలిగేటి కిష్టయ్య, సునీల్, భరత్, నవీన్, బంటి, అనిల్, రాకేశ్, రాహుల్, రాజశేఖర్, వేణు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

రాయపర్తి : పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముందుకు సాగుతున్నారని తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కిష్టాపురంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చొరవ చూపుతున్నారని తెలిపారు. పేదలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చందు విష్ణుమూర్తి, నాయకులు దేవేందర్, మేడిద మహిపాల్, అనుముల సోమయ్య, కునుసోతు శ్రీను, వల్లపు వెంకన్న, జితేందర్, గిద్దె సోమయ్య, గిద్దె ప్రసన్న, వెంకటేశ్, గద్దల రాజు, నవీన్, భూలక్ష్మి, ఎర్ర సోమయ్య, ఎర్ర సోమన్న తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌నాయక్

పర్వతగిరి : మండలవ్యాప్తంగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు కోరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బతుకమ్మ ఆడే ప్రాంగణాల్లో ఆడపడుచులకు అవసరమైన సదుపాయాలు కల్పించే దిశగా శ్రేణులు కృషి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో అవసరమైన పనులు చేయించాలని చెప్పారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుసం రాంచందర్, మాజీ ఉపసర్పంచ్ జనార్దన్, ఉపాధ్యక్షుడు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

‘ఎస్ఆర్ఆర్’ ఆధ్వర్యంలో ఆర్థిక తోడ్పాటు



పూజ చేస్తున్న సురేందర్, తదితరులు

రాయపర్తి : ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కాట్రపల్లి, కొండూరు, తిర్మలాయపల్లి, గన్నారం, సన్నూరు, పెర్కవేడు గ్రామాల్లోని దుర్గామాత విగ్రహ మండపాలకు విగ్రహాల ఏర్పాటు, నిర్వహణ కోసం రూ.2 లక్షలు ఫౌండేషన్ ప్రతినిధి, గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూ.2 లక్షల ఆర్థిక తోడ్పాటు అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండూరులో అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధూకర్‌రెడ్డి, సంది దేవేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యూసుఫ్, వివిధ పార్టీల నాయకులు కర్ర రవీందర్‌రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, సతీశ్‌రెడ్డి, నలమాస సారయ్య, రాజ్‌కుమార్, నిమ్మల అనిల్, గడ్డం రాజు, తదితరులు పాల్గొన్నారు.

‘ఎస్సై మృతికి బాధ్యత వహించాలి’



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

నర్సంపేట : దళిత సామాజికవర్గానికి చెందిన ఎస్సై శ్రీరాముల శ్రీను మృతికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బాధ్యత వహించాలని విముక్తుల చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాలులో గురుమిళ్ల రాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి శ్రీనివాస్ అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీను ఫిర్యాదును ఎస్పీ పట్టించుకోకపోగా సీఐ, కానిస్టేబుళ్లకు వత్తాసు పలకడం వల్లే బలవన్మరణం చెందాడని చెప్పారు. అలాగే శ్రీను బలవన్మరణానికి కారకులైన సీఐ కంది జితేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లను రక్షించడానికి ఎస్పీ శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. సీఐకి, కానిస్టేబుళ్లకు ముందస్తు బెయిల్ మంజూరు అయ్యిందని తెలిపారు. నిందుతులందరినీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం ప్రకారం అరెస్టు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. నిందితులకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన, ట్రైబల్ జేఏసీ నాయకులు ఉదయ్‌సింగ్, మోడెం మల్లేశ్, సీపీఐ(ఎంఎల్), బహుజన వికాస్ వేదిక నాయకుడు వీర్ల సాగర్, మాల మహానాడు నాయకుడు మేకల రాజు, బహుజన సాంస్కృతిక సమాఖ్య నాయకులు సూదమల్ల అశోక్, చక్రవర్తి, ధార స్వామి, బర్ల గౌరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ కార్యకర్త మృతి

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లికి చెందిన సీపీఎం సీనియర్ కార్యకర్త, గ్రామ పంచాయతీ మాజీ స్వీపర్ మాదాసి సాయిలు (90) ఆదివారం ఉదయం మృతి చెందారు. సాయిలు ఆ పార్టీ క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతూనే గ్రామ పంచాయతీ స్వీపరుగా దశాబ్దాల పాటు సేవలు అందించాడు. ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. సాయిలు మృతదేహానికి ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పుచ్చకాయల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపల్లి బాబు, మండల కార్యదర్శి బోళ్ల సాంబయ్య ఎర్రజెండాను కప్పి జోహార్లు అర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, బత్తిని గణేశ్, తదితరులున్నారు.

ఆటోయూనియన్ అధ్యక్షుడిగా రాజశేఖర్



దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురం–మర్రిపల్లి కాకతీయ ఆటో యూనియన్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా నేదురు రాజశేఖర్, ఉపాధ్యక్షుడుగా జనగాం మహేశ్, కార్యదర్శిగా నేదురు రాజేశ్వర్‌రావు, కోశాధికారి మైదం దయాకర్, సహాయ కార్యదర్శిగా కానుగుల స్వామి ఎన్నికయ్యారు. అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడారు. ఆటోడ్రైవర్ల సంక్షేమానికి పాటుపడతామని చెప్పారు. సమస్యలను అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

గేదె తప్పిపోయిందని పోలీసులకు ఫిర్యాదు

ఐనవోలు : గేదె తప్పిపోయిందని బాధిత రైతు కందిక రాజు తెలిపాడు. మండల కేంద్రానికి చెందిన బాధిత రైతు రాజు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే పంటపొలాల వద్ద మాచనపల్లి చెరువు సమీపంలో మూడు గేదెలను కట్టేశాడు. శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూసే సరికి రెండు గేదెలు మాత్రమే ఉన్నాయి. మరో గేదె తాడు విడిపించి ఎవరో తీసుకెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. గేదె కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎవరికైనా కనబడితే తన ఫోన్ నంబర్‌కు 9533401442 సమాచారం ఇవ్వాలని కోరాడు. అదే విధంగా గేదె అడ్రస్ తెలిపినవారికి రూ.5 వేలు నగదు బహుమతి అందిస్తామని ప్రకటించాడు.

శాలివాహన సంఘం అధ్యక్షుడిగా భద్రయ్య

దామెర : వీరభద్రస్వామి శాలివాహన (కుమ్మర) సంఘం అధ్యక్షుడిగా దామెరుప్పుల భద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో కులపెద్దల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భద్రయ్య, ఉపాధ్యక్షుడిగా దామెరుప్పుల అశోక్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా శంకర్, ఐలేష్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయాలి

గూడూరు : సామాజిక సేవా దృక్పథంతో మనం ఇచ్చే రక్తంతో మరొకరి ప్రాణానికి ఉపయోగపడుతుందని, ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో ఆదివారం ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ నాయకులు 50మంది రక్తదానం చేయగా, శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నాయకుడు వాంకుడోతు కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు స్వీటు తినిపించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టి వెంకన్న, బీరం శ్రీపాల్‌రెడ్డి, మధుగౌడ్, ఎడ్ల నరేశ్‌రెడ్డి, రమేశ్, యాకయ్య పాల్గొన్నారు.

నేడు చీరల పంపిణీ

గూడూరు : సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఏజెన్సీ గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు ఐటీడీఏ నుంచి నేడు చీరలు పంపిణీ చేయనున్నట్లు ఐకేపీ సీసీ కందిక రమేష్, ఎంపీసీ దోసపాటి జ్యోతి ఆదివారం తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నర్సంపేట : ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు



వర్ధన్నపేటలో..



గీసుకొండ : ఎలుకుర్తి శిశుమందిర్‌లో..



గీసుకొండ : మరియపురంలోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో పూర్వవిద్యార్థులు

నర్సంపేట : పట్టణంలోని ఉదయశ్రీ హైస్కూల్‌లో 1999–2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. నాడు తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్ నిమ్మని జగదీశ్వర్ మాట్లాడారు. విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను, చిన్ననాట స్నేహితులను మరువకూడదని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ కీలకమని చెప్పారు. ఆ సమయంలో సరైన దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయులు అభినందనీయులని కొనియాడారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు దామోదర్, నవీన్, శివ, రామకృష్ణ, కళ్యాణి, మాధురి, ఆరీఫ, ప్రవళిక, అనూప్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హైస్కూల్‌లో..

వర్ధన్నపేట : పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1997–98 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 26 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుని ఆనందడోలికల్లో తేలియాడారు. నాటి ఉపాధ్యాయులను మేళతాళాలతో పూలవర్షం కురిపిస్తూ వేదిక మీదకు ఆహ్వానించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు మాట్లాడారు. వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన క్రమంలో స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒకరికొకరు తోడునీడగా స్నేహం కొనసాగించాలని ఆకాంక్షించారు. నాటి ఉపాధ్యాయులను మరువబోమని, అవకాశం వస్తే అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తోటకూరి శ్రీధర్, కొండేటి మధు, సతాలె హేమంత్, తుమ్మల శ్రీధర్, గిరిప్రసాద్, ఐత రవి, కుక్కల ఎల్లేశం, సంకూరు శ్రీనివాస్, నగేశ్, వెంకటరాజు, మైదం రజిత, గీర్వాణి, శ్రీదేవి, భాగ్య, సుజాత, హసీనా తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్ స్కూల్‌లో..

గీసుకొండ : మండలంలోని మరియపురం సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో 1999–2000లో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం జరిగింది. మొత్తం 54 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తమ గురువులను సన్మానించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాలకు వంద కుర్చీలు డొనేట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల సుపీరియర్ ఫ్లేవియా, హెచ్‌ఎం సౌజన్య, ఉపాధ్యాయులు రాజయ్య, యాదగిరి, నర్సయ్య, రోజ్‌మేరి, కృష్ణమూర్తి, సతీష్‌బాబు, నరేందర్, విజయనిర్మల, సునీత, శాంత, బాలశౌరి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎలుకుర్తి సరస్వతి శిశుమందిర్‌లో..

మండలంలోని ఎలుకుర్తిహవేలిలోని సరస్వతి శిశుమందిర్‌లో 2004–05 సంవత్సరం టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో అప్పటి గురువులను విద్యార్థులు సన్మానించారు. వారితో తమకు ఉన్న అనుబంధాలను నెమరువేసుకున్నారు.

భారీ వర్షం



నర్సంపేట : పట్టణంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులతో కూడిన వర్షానికి అంబేడ్కర్ సెంటర్‌లో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్వాగత తోరణం నేలకూలింది. పట్టణంలోని పలు రోడ్లు జలమయం అయ్యాయి.

రేపు సహస్ర కమలయుక్త కుంకుమార్చన

పర్వతగిరి : మండలంలోని కల్లెడలోని శ్రీ భూనీళా సమేత శ్రీ ప్రసన్న కొలను వెంకటేశ్వరస్వామి ఆలయంలో రేపు (మంగళవారం) సాయంత్రం సహస్ర కమలయుక్త కుంకుమార్చన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు అజయ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనదల్చిన భక్తులు రూ.101 పూజా రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ 9533726958, 9490124546ల్లో సంప్రదించాలని సూచించారు.

‘నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ను నియమించండి’



వినోద్‌కుమార్‌కు పూలబొకే అందిస్తున్న నాయకులు

వర్ధన్నపేట : బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ను నియమించాలని ఆ పార్టీ నాయకులు బోయినపెల్లి సోమేశ్వర్‌రావు, కంజర్ల రవికుమార్, కంజర్ల మహేశ్ కోరారు. ఈ మేరకు వారు హైదరాబాద్‌లో పార్టీ అగ్రనేత, మాజీ ఎంపీ బోయినపెల్లి వినోద్‌కుమార్‌ను ఆదివారం కలిసి మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని చెప్పారు. నియోజకవర్గానికి ఇన్‌చార్జ్ లేకపోవడంతో శ్రేణులకు దిశానిర్దేశం చేసే పెద్దదిక్కు లేకుండా పోయిందని ఆందోళన వెలిబుచ్చారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ను నియమిస్తే పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. అర్హులను గుర్తించి ఎంపిక చేయాలని కోరారు. తొలుత వినోద్ కుమార్‌కు పూలబొకే అందించారు. కార్యక్రమంలో నాయకులు కందుగుల నర్సయ్య, బొచ్చు జ్యోతి, యాదగిరి, చందు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారులు

వర్ధన్నపేట : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక ఉద్యమకారులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌కు వినతిపత్రం అందజేశారు. నర్సంపేటలోని సిటిజన్స్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఉద్యమకారులు హాజరై కోదండరామ్‌ను కలిసి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించేలా, హామీలు అమలు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉద్యమకారులు మేడిశెట్టి లక్ష్మణ్, అన్వర్, పులి శ్రీనివాస్ తదితరులున్నారు.

నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలి

ఐనవోలు : ఈనెల 9న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న నిరసన ప్రదర్శనకు యువత, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు హాజరై జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొక్కల నారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరుగకుండానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయ పోస్టులకు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో మాదిగ బిడ్డలకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. 11 వేల డీఎస్సీ ఉద్యోగాల భర్తీలో 1500 ఉద్యోగాలు ఎస్సీలకు వస్తున్నట్లు చెప్పారు. వర్గీకరణ చేయకపోవడంతో మాదిగలకు అన్యాయం జరిగి, మాలలకు లబ్ధి చేకూరుతుందని ఆరోపించారు. ప్రతి గ్రామం నుంచి మాదిగ బిడ్డలందరూ తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపాలన్నారు. వెంకన్న, కొమురయ్య, ఇస్లాంబాబు, రమేష్, వేణు, ప్రవీణ్, ఐలయ్య, యాకూబ్, అనిల్ పాల్గొన్నారు.